క్లుప్తంగా

ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డితో రవాణాశాఖ అధికారుల భేటీ



ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్‌రెడ్డితో మాట్లాడుతున్న రవాణాశాఖాధికారులు

కావలి: కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డిని కావలి ఆర్టీఓ సుధాకర్‌రెడ్డి, ఎంవీఐ సుందరరావు గురువారం మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యే నివాసంలో కలిశారు. మద్దూరుపాడు వద్ద నూతనంగా నిర్మించిన రవాణాశాఖ కార్యాలయ ప్రారంభోత్సవానికి హాజరు కావాలని ఆహ్వానించారు. అనంతరం శాఖాపరమైన అంశాలపై ఎమ్మెల్యేతో చర్చించారు.

కౌన్సిలర్ ఉత్తరక్రియలకు విక్రమ్‌రెడ్డి హాజరు



కొండా యుగలక్ష్మి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

ఆత్మకూరు: ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు కౌన్సిలర్ కొండా యుగలక్ష్మి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఆమె ఉత్తరక్రియలు గురువారం ఆత్మకూరులో నిర్వహించడంతో ఆ కార్యక్రమానికి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, పలువురు పార్టీ నాయకులతో కలిసి హాజరయ్యారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పార్లపల్లిలో నేడు గడప గడపకు మన ప్రభుత్వం

కొండాపురం: మండలంలోని పార్లపల్లి సచివాలయ పరిధిలో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చిమ్మిలి రాజేంద్రప్రసాద్ గురువారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి హాజరవుతారన్నారు. మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

రీసర్వే వెరిఫికేషన్‌ను పక్కాగా చేయండి



తహసీల్దార్‌కు సూచనలిస్తున్న ఆర్డీఓ శీనానాయక్

అల్లూరు: మండలంలో జరుగుతున్న రీసర్వే ఫీల్డ్ వెరిఫికేషన్‌ను పక్కాగా నిర్వహించాలని ఆర్డీఓ శీనానాయక్ సూచించారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఫీల్డ్ వెరిఫికేషన్‌ను పక్కాగా, కచ్చితత్వంతో త్వరతగతిన గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తికి చట్టబద్ధత, ఆత్మగౌరవం

- దగదర్తి ఎంపీపీ ప్రసాద్‌నాయుడు



భూహక్కు పత్రాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీప తాళ్లూరు ప్రసాద్‌నాయుడు

కావలి: తరతరాలుగా సొంత భూములకు హక్కులు సంపూర్ణంగా లేక అవస్థలు పడుతున్న రైతులు, భూ యజమానుల ఆస్తికి చట్టబద్ధత, ఆత్మగౌరవం సంపూర్ణంగా కల్పించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారని దగదర్తి ఎంపీపీ తాళ్లూరు ప్రసాద్‌నాయుడు అన్నారు. దగదర్తి మండలం ధర్మావరం పంచాయతీ లింగాలపాడులో గురువారం భూ హక్కు పత్రాలు రైతులకు, భూ యజమానులకు ఎంపీపీ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ భూ రికార్డులు ఎప్పటికప్పుడు తారుమారు అవుతుండడం, హద్దులు మారిపోతుండడం తదితర వాటి వల్ల భూములపై అప్పులు తీసుకుని అవసరాలు గడుపుకోవడానికి అవస్థలు పడే దారుణమైన పరిస్థితులను రైతులను ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. రైతులు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తుండేవారు. ఇలాంటి దయనీయమైన పరిస్థితుల నుంచి రైతులను శాశ్వతంగా విముక్తి కల్పించాలనే మహోన్నత సంకల్పంతో ముఖ్యమంత్రి 'వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు- భూరక్ష పథకాన్ని ప్రారంభించాన్నారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చొరవ తీసుకోవడంతో లింగాలపాడులోని భూములన్నింటినీ రీసర్వే చేసి భూహక్కు పత్రాలను రైతులకు అందజేసినట్లు ఎంపీపీ చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, వివిధ శాఖల అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట



స్టాల్స్‌ను పరిశీలిస్తున్న సమన్వయకర్త రాజగోపాల్‌రెడ్డి



ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న రాజారెడ్డి



మందులు పంపిణీ చేస్తున్న అధికారులు, నాయకులు



దుత్తలూరు: కళ్ల ద్దాలు పంపిణీ చేస్తున్న దృశ్యం



మెడికల్ కిట్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ



చింతలదేవిలో కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న చిమ్మిలి రవీంద్ర, ఎంపీడీఓ బ్రహ్మయ్య

- మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

ఉదయగిరి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోందని ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆయన గురువారం మండలంలోని కృష్ణంపల్లిలో సర్పంచ్ అక్కి ప్రమీల అధ్యక్షతన జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో మాట్లాడారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా ముందుగా వలంటీర్లు, వైద్య సిబ్బంది ఇంటింటా సర్వే నిర్వహించి అనారోగ్య సమస్య ఉన్న వారిని గుర్తించి వారి గ్రామాలకే వైద్య నిపుణులను రప్పించి వైద్య సేవలందించడం హర్షించదగ్గ విషయమన్నారు. మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ జి.ఓబుల్‌రెడ్డి, జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు గాజుల తాజుద్దీన్, సర్పంచ్‌లు కె.వెంకటేశ్వర్‌రెడ్డి, సయ్యద్ గౌస్‌మొహిద్దీన్, కె.కృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు అక్కి భాస్కరరెడ్డి, జి.శ్రీనివాసులరెడ్డి, మూలె సుబ్బారెడ్డి, ఎంపీడీఓ డి.ఈశ్వరమ్మ, తహసీల్దార్ సానా శ్రీనివాసులరెడ్డి, ఈఓపీఆర్డీ మల్లికార్జున వైద్య, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష.. ప్రతి కుటుంబానికి రక్ష

సీతారామపురం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ప్రతి కుటుంబానికి రక్షన కవచంలా నిలుస్తుందని ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజారెడ్డి అన్నారు. ఆయన మండలంలోని మారంరెడ్డిపల్లి సచివాలయంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చింతంరెడ్డి సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ చెరుకుపల్లి రమణారెడ్డి, ఎస్ఎఫ్‌డీ సంస్థ చైర్మన్ కలివెల ఎలీషా కుమార్, మండల ఉపాధ్యక్షుడు బసిరెడ్డి కృష్ణారెడ్డి, తహసీల్దార్ ఎంవీ సుధాకర్‌బాబు, ఎంపీడీఓ రంగసుబ్బరాయుడు, మండల జేసీఎస్ కన్వీనరు బాలినేని మాబయ్య, పలు శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి ప్రభుత్వ వైద్యసేవలు

వరికుంటపాడు: ప్రతి ఇంటికి ప్రభుత్వ వైద్య సేవలు అందాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని జెడ్పీటీసీ ఆర్.నాగేంద్ర, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఏ బాలగురవారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు జి.రామాంజనేయులు అన్నారు. గురువారం మండలంలోని రామాపురం సచివాలయ ఆవరణలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్షలో పాల్గొని మాట్లాడారు. ఎంపీడీఓ శ్రీదేవి, వైస్ ఎంపీపీ డి.మధు, ఎంఈఓ రమణయ్య, వైద్యాధికారులు ఆయేషా, కరీష్మా, సచివాలయ కన్వీనర్ డి.చెన్నారాయుడు, నాయకులు ఎం.చెన్నకేశవులు, టి.నరసింహారావు, ఆర్.మధు పాల్గొన్నారు.

వెంకటంపేటలో..

దుత్తలూరు: మండలంలోని వెంకటంపేట సచివాలయ పరిధిలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి, సర్పంచ్‌లు పెరుమాళ్ల సుజాత, కనసాని ఆదెమ్మ, ఎంపీటీసీ ఎస్తేరమ్మ, నందిపాడు సొసైటీ అధ్యక్షుడు మండ్ల శ్రీనివాసులు, సొసైటీ డైరెక్టర్ దశరథరామిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనరు అన్నంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఎంపీడీఓ సాయిప్రసాద్, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

శంఖవరంలో..

వింజమూరు(ఉదయగిరి): మండలంలోని శంఖవరం సచివాలయంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం జరిగింది. ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమలో జెడ్పీటీసీ గణపం బాలకృష్ణారెడ్డి, ఎంపీడీఓ రాజేష్‌బాబు, తహసీల్దార్ చొప్పా రవీంద్ర, సీడీపీఓ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

14 రకాల వ్యాధులకు వైద్య పరీక్షలు

కొండాపురం : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా 14 రకాల వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చిమ్మిలి రవీంద్ర తెలిపారు. గురువారం మండలంలోని చింతలదేవిలో జగనన్న ఆరోగ్య సురక్ష జరిగింది. వైద్యులు వినీతరెడ్డి, లక్ష్మీనారాయణమ్మ, రేవంత్, హర్షవర్ధన్ 580 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 50 మందికి కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బ్రహ్మయ్య, ఎంపీటీసీ మేకల హజరత్, ఇన్‌చార్జి ఈఓపీఆర్‌డీ ఎల్ చెన్నకేశవులు, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, వైఎస్సార్‌సీపీ నాయకులు వీరేళ్ల చంద్రయ్య, పొబ్బరాజు కమలాకర్ పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత



పౌష్టికాహార స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ఆదిలక్ష్మి



అల్లూరు: ఆరోగ్య సురక్ష కిట్‌ను పంపిణీ చేస్తున్న నాయకులు, వైద్య సిబ్బంది

బిట్రగుంట: రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పించే దిశగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి తెలిపారు. బోగోలు మండలం అల్లిమడుగు పంచాయతీ కడనూతలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కోవూరుపల్లి పీహెచ్‌సీ వైద్యులతో పాటు నెల్లూరుకు చెందిన వైద్యనిపుణులు స్థానికులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి అక్కడికక్కడే వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వైద్య సేవలతో పాటు మందులు కూడా అందజేశారు. గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. కావలి ఏఎంసీ చైర్మన్ ప్రసాద్, ఎంపీపీ మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వీరరఘుయాదవ్, సర్పంచ్ కనిగంటి సుజన, ఎంపీటీసీ మల్లి మోహన్, నాయకులు మేకల శ్రీనివాసులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

కావలి: మండలంలోని అన్నగారిపాళెంలో గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్షలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన మహిళలు, వృద్ధులతో ఆమె మాట్లాడారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు, బాలింతలకు, గర్భిణులకు అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ గోళ్ల సుప్రియ, ఏఎంసీ చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, జెడ్పీటీసీ సభ్యుడు జంపాని రాఘవులు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే కార్పొరేట్ వైద్యం

అల్లూరు: ప్రజలందరూ ఆరోగ్యంగా ఆనందంగా, సంతోషంగా ఉండాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తున్నారని అల్లూరు పట్టణ అధ్యక్షుడు దండా కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు నీలం సాయికుమార్ అన్నారు. గురువారం సచివాలయం-2 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కమిషనర్ ఫణికుమార్, నాయకులు షేక్ ఉస్మాన్, మోహన్ రెడ్డి, భక్తవత్సలరెడ్డి, కరుణాకర్, సుధ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

జెండాదిబ్బలో..

సంగం: మండలంలోని జెండాదిబ్బలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యాధికారి శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో 513 మంది ప్రజలకు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దారు నాగరాజు, ఎంపీడీఓ గోపి, వైద్యాధికారిణి డాక్టర్ ప్రతిమ, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు రావుల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాడేరు, చిలకలమర్రిలో..

చేజర్ల: చేజర్ల మండలం పాడేరు సచివాలయం, అనంతసాగరం మండలం చిలకలమర్రి సచివాలయం పరిధిలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. పాడేరులో 371 మందికి, చిలకలమర్రిలో 350 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పి.గంగాధర్‌రెడ్డి, ఎంపీడీఓ ఎస్‌కే కరిముల్లా, గ్రామ సర్పంచ్ జి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యులు జి ప్రభావతి, చిలకలమర్రిలో ఎంపీడీఓ మధుసూదనరావు, సర్పంచ్ కటారి నారాయణమ్మ, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



చేజర్ల మండలం పాడేరులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం



జెండాదిబ్బలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

అందరికీ రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష



బట్టేపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్డులు పంపిణీ చేస్తున్న అధికారులు, నాయకులు

ఆత్మకూరురూరల్: పేద, ధనిక తేడా లేకుండా ప్రజలు అందరికి ఆరోగ్య రక్ష కల్పించేందుకే ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష అమలు చేస్తుందని ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని బట్టేపాడులో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఎంపీపీ ప్రారంభించారు. జెడ్పీటీసీ ప్రసన్నలక్ష్మి, సొసైటీ చైర్మన్ బొమ్మిరెడ్డి రవి, సొసైటీ మాజీ చైర్మన్ వాసిపల్లి లక్ష్మీరెడ్డి, సర్పంచ్ చెరుకూరు చిన్న చెంచయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కంపసముద్రంలో..



కంపసముద్రంలో మాట్లాడుతున్న బొర్రా సుబ్బిరెడ్డి

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): మర్రిపాడు మండలం కంపసముద్రంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్ ఆధ్వర్యంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొర్రా సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు, ఎంపీడీఓ పరిమి నాగమణి, సొసైటీ అధ్యక్షుడు నారపరెడ్డి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనుమసముద్రంలో..



జగనన్న ఆరోగ్య సురక్షలో గ్రామస్తుడికి ఈసీజీ తీస్తున్న వైద్య సిబ్బంది

అనుమసముద్రంపేట: అనుమసముద్రంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్, జేసీఎస్ కన్వీనర్ పులిమి వెంకటరమేష్‌రెడ్డి, సర్పంచ్ కుడారి హజరత్తమ్మ, ఏఎస్‌పేట, చిరమన పీహెచ్‌సీల వైద్యులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడండి

- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



మాడుతున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

అనుమసముద్రంపేట/నెల్లూరు (దర్గామిట్ట): ప్రముఖ పుణ్యక్షేత్రం ఏఎస్‌పేట హజరత్ ఖాజానాయబ్‌రసూల్ దర్గాలో ఈ నెల 11వ తేదీ నుంచి జరిగే 250 గంధమహోత్సవానికి దేశ నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు వస్తారని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టి బాధ్యత తీసుకోవాలని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచించారు. గురువారం సాయంత్రం నెల్లూరులోని మేకపాటి నివాసంలో గంధమహోత్సవంపై దర్గా అధికారులు, ముస్లిం మైనార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులతో ఆయన సమీక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దర్గాకు ప్రతి ఏటా వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతోందని, భక్తుల తాకిడికి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. పారిశుధ్యం, విద్యుదీకరణ, తాగునీరు, మరుగుదొడ్లు, భక్తులకు వసతి సౌకర్యాలు, పార్కింగ్, శాంతిభద్రతలపై ఆయా శాఖల అధికారులు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని, ఆక్రమణల తొలగించిన వ్యర్థాలను శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దర్గా ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని కేంద్ర పర్యాటకశాఖ మంత్రి కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో రూ.63.84 కోట్లు, ఏఎస్‌పేట దర్గాలో రూ.5.072 కోట్ల ప్రతిపాదనలు అందజేసినట్లు వివరించారు. ఎంపీపీ బోయళ్ల పద్మజారెడ్డి, తహసీల్దారు ఏవీ రమణరావు, సంగం సీఐ రవినాయక్, పంచాయతీ కార్యదర్శి యస్దానిబాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు షేక్ జిలానీ, సొసైటీ చైర్మన్ కల్లూరు ప్రభాకర్‌రెడ్డి, అంబవరపు కోటిరెడ్డి, నాయబ్ తదితరులు ఉన్నారు.

ఆత్మకూరు అభివృద్ధికి ఏడీఎఫ్ ప్రణాళికలు



మాట్లాడుతున్న మేకపాటి విక్రమ్‌రెడ్డి పక్కనే బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి

- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి
- పలువురు పట్టణ ప్రముఖులతో ఆత్మీయ సమావేశం

ఆత్మకూరు: ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ద్వారా మున్సిపాలిటీతో పాటు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనుల కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని తన కార్యాలయంలో ఆయన గురువారం పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, ఆర్యవైశ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన దృష్టికి పలు సమస్యలను తీసుకొచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ఏడీఎఫ్ ద్వారా చేయనున్న పనులను వివరించారు. ఇప్పటికే రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో రూ.44 లక్షల వ్యయంతో ఎంజీఆర్ సుజల ప్రవంతి వాటర్ ప్లాంట్‌ను విస్తరించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ఐదు శ్మశాన వాటికల్లో కర్మక్రతువులు నిర్వహించేందుకు ఏడీఎఫ్ ద్వారా అభివృద్ధి పనులు చేపట్టేందుకు సిద్ధం కానున్నట్లు తెలిపారు. డిజిటల్ లైబ్రేరీలు ఏర్పాటు చేశామన్నారు. మున్సిపల్ పరిధిలో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ వృథా జలాలను ఇతర అవసరాలకు ఉపయోగించుకునేలా నివేదిక సిద్ధం చేశామని, వాటిని త్వరలోనే కార్యరూపం దాల్చనున్నట్లు తెలిపారు. ఎంజీఆర్ మున్సిపల్ బస్టాండ్‌లో అన్ని డిపోలకు చెందిన బస్సులు పట్టణంలోకి వచ్చేలా రవాణాశాఖ మంత్రి పినిపె విశ్వరూప్ దృష్టికి ఇటీవల తీసుకెళ్లామని, ఆ సమస్య పరిష్కారం కానుందని ఎమ్మెల్యే అన్నారు. ఏడీఎఫ్ వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేస్తున్నామని, దీని ద్వారా ప్రతి గ్రామం, వార్డులో అవసరమైన అభివృద్ధి పనులు వాటికి దాతలు అందించిన సహకారం వినియోగించిన తీరు పొందు పరచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, పట్టణ పార్టీ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, పలువురు ఆర్యవైశ్య ముఖ్యులు, పట్టణ వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన విద్యుత్ శాఖ ఎస్ఈ



ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని సత్కరిస్తున్న ఎస్ఈ విజయన్

కావలి: ఏపీఎస్పీడీసీఎల్ నెల్లూరు జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) వేలూరు విజయన్ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డిని కావలిలోని ఆయన నివాసంలో గురువారం కలిశారు. ఇటీవల ఎస్ఈగా బాధ్యతలు స్వీకరించిన విజయన్ మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువతో సత్కరించారు. కావలి నియోజకవర్గంలో విద్యుత్‌శాఖకు సంబంధించిన పలు అంశాలను ఎమ్మెల్యే ఎస్ఈ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంట విద్యుత్ శాఖ జిల్లా కన్‌స్ట్రక్షన్ ఈఈ పి. శ్రీధర్‌రెడ్డి, కావలి టౌన్ ఏఈ వై.వసంతరావు తదితరులు ఉన్నారు.

పందిళ్లపల్లికి ఎమ్మెల్యే పరామర్శ



పందిళ్లపల్లి సుబ్బారెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

అనుమసముద్రంపేట: వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పందిళ్లపల్లి సుబ్బారెడ్డిని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి నెల్లూరులోని ఆయన నివాసంలో గురువారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురై నెల్లూరులో విశ్రాంతి తీసుకుంటున్న కన్వీనర్ సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ పందిళ్లపల్లి రాజేశ్వరమ్మ నివాసానికి ఎమ్మెల్యే వెళ్లి సుబ్బారెడ్డి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలని, త్వరగా కోలుకుని ప్రజాక్షేత్రంలో పర్యటించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజవోలు సొసైటీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యుడు సంధాని, వక్ఫ్‌బోర్డు వైస్ చైర్మన్ షేక్ సంధాని, సూరా శ్రీనివాసులరెడ్డి, అంబటి కోటిరెడ్డి ఉన్నారు.

యువత స్వయం కృషితో రాణించాలి

- ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



ఎమ్మెల్యే జెడ్పీ మాజీ చైర్మన్లకు బొకేలు అందజేసి స్వాగతం పలుకుతున్న దుకాణ నిర్వాహకులు

ఆత్మకూరు: యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం కృషితో రాణించేందుకు వ్యాపారాలు ప్రారంభించడాన్ని ప్రోత్సహిస్తున్నట్లు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ సమీపంలో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన లస్సీ సెంటర్‌ను జెడ్పీ మాజీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఇలాంటి వారికి ప్రభుత్వ సహకారం సంపూర్ణంగా ఉంటుందన్నారు. నాణ్యమైన సరుకులను, ఆహార పదార్థాలను విక్రయించాలని అప్పుడే ప్రజల్లో నమ్మకం ఏర్పడి వ్యాపారాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. నిర్వాహకుడు అబ్దుల్ రజాక్‌ను అభినందించారు. ఆయన వెంట పార్టీ నాయకులు మున్సిపల్ చైర్‌పర్సన్ జి వెంకటరమణమ్మ, ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, సయ్యద్ జమీర్, షేక్ రహీం, నోటి వినయ్‌కుమార్ రెడ్డి, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్ర సాంకేతికతపై ఆసక్తి పెంచుకోవాలి

- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి
- ఘనంగా అంతరిక్ష వారోత్సవాలు



అంతరిక్ష ప్రయోగాల నామూనాలను పరిశీలిస్తున్న విద్యార్థులు

సంగం: విద్యార్థులు శాస్త్ర సాంకేతికతపై ఆసక్తి పెంచుకోవాలని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రపంచ అంతిరక్ష వారోత్సావాలు ఘనంగా జరిగాయి. సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ శాస్త్రవేత్త టీ శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో రాజునాయక్, హేమాద్రి, మరో 15 మంది శాస్త్రవేత్తల బృందం, సాంకేతిక నిపుణులు ఎస్‌డీఎస్‌సీ, స్పేస్ సైన్స్ వివరిస్తూ నమూనాలతో ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. తక్కువ ఖర్చుతో అంతరిక్షంలోకి రాకెట్లు పంపే సామర్థ్యం భారత్ సాధించిందన్నారు. సాంకేతికంగా అంతరిక్ష విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఆత్మకూరు శ్రీహరికోటకు దగ్గరగా ఉందని, సహాయ పరికరాలు తయారు చేసే హబ్ ఏర్పాటు చేయడానికి అవకాశం కల్పిస్తే తాము సహకరిస్తామన్నారు. శ్రీహరికోట శాస్త్రవేత్త శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి మానవుడు అంతరిక్ష ప్రయోగాల ఫలితాలను తెలుసుకోడమే భారతే అంతరిక్ష వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ అంతరిక్ష ప్రదర్శనలో గగన్‌యాన్ రాకెట్ విద్యార్థులను ప్రత్యేకంగా ఆకర్షించింది. గగన్‌యాన్ ప్రయోగానికి సంబంధించి అంతరిక్ష పరిశోధన సంస్థ ప్రయోగానికి అన్ని విధాలుగా సంసిద్ధమవుతోందన్నారు. వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపించడం కోసం గగన్‌యాన్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వివరించారు. ఈ సందర్భంగా బస్సు ఎగ్జిబిషన్, పలు రకాల రాకెట్ నమూనాలు, చంద్రయాన్-3 నమూనా, శాస్త్రవేత్తలు వీడియో ద్వారా విద్యార్థులకు చూపించిన పలు ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉప విద్యాశాఖాధికారి రాఘురామయ్య, ఎంఈఓ సుధీర్ బాబు, పాఠశాల హెచ్‌ఎం పీ సుబ్బయ్య, సైన్స్ జిల్లా అధికారి శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పులగం శంకర్‌రెడ్డి, జెడ్పీటీసీ రావుల లక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు కంటాబత్తిన రఘునాథ్‌రెడ్డి, కర్నాటి రవీంద్రరెడ్డి, ముడి మల్లికార్జునరెడ్డి, గుండాల బాలచంద్రారెడ్డి, మెట్టుకూరు వాసుదేవరెడ్డి, తహసీల్దారు నాగరాజు, ఎంపీడీఓ గోపి, ఎంఈఓలు జానకీరాం, మల్లయ్య, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ సుభాషిణి, ఎస్సై నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.